క్లుప్తంగా

బోరు వేయించిన కాంగ్రెస్ నాయకులు



కృష్ణా: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు నూతన బోరును వేయించారు. ఈ మేరకు.. మండల మైనార్టీ సంఘం అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్ మాట్లాడుతూ.. త్వరలోనే ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా ముందుగానే బోరు వేయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిద్రామప్ప, తిమ్మన్న, నాగప్ప, ఆసీఫ్, సుదర్శన్, రవి పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారులకు శిక్షణ



మక్తల్: తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆదేశాల మేరకు మండలంలోని కర్ని ఉన్నత పాఠశాలలో పీడీ రూప ఆధ్వర్యంలో శనివారం జాతీయ స్థాయి క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని కోళ్ల వెంకటేష్ ప్రారంభించారు. ఈ నెల 25నుంచి 29వరకు ఉత్తర ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి ఖోఖో క్రీడా పోటీలో పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంతి పీఈటీ గోపాలం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ కుమార్, రాఘవేందర్‌గౌడ్, కీర్తన, రంజిత్, సతీష్, సుధీర్ పాల్గొన్నారు.

తవ్వారు.. వదిలేశారు



నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రానికి సమీపంలోని మారుతి బైక్ షోరూం వద్ద గత నెల రోజులుగా పైప్‌లైన్ పగిలి మిషన్ భగీరథ నీరు రోడ్డుపైపారి వృథాగా పోతుంది. సంబంధిత పురపాలక సిబ్బంది గమనించినప్పటికీ మరమ్మతు చేయకుండా గోతి తవ్వి వదిలి పెట్టారు. దీంతో ఆ ప్రాంతమంతా ఓ నీటి మడుగును తలపిస్తుంది. నెల రోజులు గడుస్తున్నా పైప్ లైన్ లీకేజీ మరమ్మతు చేపట్టకుండా అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు మండిపడుతున్నారు.

ఆలయంలో ప్రత్యేకపూజలు



కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గ్రామస్తులు కార్తీక దీపోత్సవం సందర్భంగా దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో గ్రామ భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

వడ్లు క్వింటా రూ.3,363

నారాయణపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం వడ్లు (హంస) క్వింటాకు గరిష్టం రూ.3,363, కనిష్టంగా రూ. 1,565 ధర పలికింది. అలాగే, వడ్లు (సోనా) క్వింటాకు గరిష్టం రూ.2,513, కనిష్టంగా రూ.1,606 ధరలు పలికాయి.

గ్రూప్-4లో ప్రతిభ కనబరిచిన యువతి



రవీనా

ఊట్కూరు: మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగయ్యగౌడ్ కూతురు రవీనా గ్రూప్ -4 ఫలితాలలో ప్రతిభ కనబర్చి ఉద్యోగం సాధించారు. 168 మార్కులు సాధించడంతో గురుకుల పాఠశాల జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగం రావడంపై గ్రామస్తులు భీంరెడ్డి, ఎల్లప్ప, శంకరమ్మ, వెంకటేష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

కంసాన్‌పల్లి నుంచి..

ధన్వాడ: గ్రూప్ -4 ఫలితాలల్లో మండలంలోని కంసాన్‌పల్లి నుంచి సాయి సూర్యప్రకాష్ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు.. జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే వ్యక్తిగత పీఏ చిట్టెం మాధవరెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో భగవంతు, బసవరాజ్, రమేష్, పరంధాములు, నారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అదును చూసి.. ధరలు పెంచి

- భారీగా పెరిగిన వరికోత యంత్రాల అద్దె ధరలు
- గంటకు రూ. 2,800 పెంచిన వైనం
- చెప్పిన ధర ఇస్తేనే పంట కోత

మరికల్: కోతకొచ్చిన పంట చేతికొచ్చే వేళ ఖర్చులు తడసి మోపెడవుతున్నాయి. వరికోత మెషీన్ల అద్దెలకు రెక్కలొచ్చాయి. ఇదే అదునుగా చూసి వరికోత మెషీన్ల యజమానులు ఏకంగా గంటకు రూ. 2800పెంచి రైతులను దోచుకుంటున్నారు. డీజిల్ ధరలు కూడా పెరగకముందే మెషీన్ల యజమానులు ఇష్టానుసారంగా ధరలను పెంచడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు పంటను కాపాడుకోవాలనే తపనతో రైతులు ఆరాటపడుతుండగా.. మరోవైపు మెషీన్ల కొరతతోపాటు కూలీలు, రవాణా ఛార్జీలు పెరగడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. డీజిల్, పెట్రోలు ధరలను సాకుగా చూపుతూ మెషీన్ల యజమానులు వాహనాల డ్రైవర్ల చార్జీలను భారీగా పెంచుతున్నారు. జిల్లాలో కోయిల్ సాగర్ ఆయకట్టు కిందసాగు చేసిన వరిపంటల కోతలు ప్రారంభమయ్యాయి. మండలంలో 18వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. కోతలు కూడా అదేస్థాయిలో పెద్ద ఎత్తున సాగుతున్నాయి.

యంత్రాలపైనే ఆధారం..

వరి కోతలకు 90శాతం పైగా యంత్రాలనే వాడుతున్నారు. ఇదే సమయంలో రైతుల అవసరాలను సొమ్ము చేసుకునేందుకు మెషీన్ల యజమానులు ధరలను పెంచారు. వరికోత మెషీన్ల కొరత మండలంలో తీవ్రంగా ఉండటంతో గంటకు రూ. 2,800నుంచి 3,500 వరకు పెంచారు. గత వర్షాకాలంలో వరి కోతలు చేసే టూవీలర్ హార్వెస్టర్ మెషీన్ గంటకు రూ.2,200, ఉండగా ఇప్పుడు దానిని రూ. 2,400కు పెంచారు. తడి నేలల్లో సైతం వరిని కోసే ట్రాక్ యంత్రానికి గతంలో గంటకు రూ.3,000 ఉండగా ఇప్పుడు రూ. 3,500కి పెంచారు. దీంతో పాటు గడ్డిని కట్టగట్టే బేలర్ మెషీన్ల యజమానులు గతంలో కట్టకు రూ. 20 ఉండగా రూ.40కి పెంచారు. ధాన్యాన్ని బస్తాల్లోకి, ట్రాక్టర్ల మీదకు చేర్చేందుకు కూలీ రెట్టింపయ్యింది. ధాన్యాన్ని రైతుల ఇళ్ల వద్దకు తీసుకెళ్లేందుకు ట్రాక్టర్ల యజమానులు రవాణా చార్జీలను భారీగా పెంచారు. చివరకు అన్నిపోను రైతులకు మిగిలేది అప్పులు మాత్రమేనంటు రైతులు ఆవేదన చెందుతున్నారు.



వరిపంటను కోత వేస్తున్న యంత్రం

పెట్టుబడి కూడా రాలేదు.



ఒక గంటలో కోతవేసే ఎకరాన్నర వరిపంటకు కోత మెషిన్ యజమాని 3గంటల సమయం చేశాడు. మూడు గంటలకు కలిపి రూ.7500 కట్టించుకున్నాడు. మూడు గంటల సమయం ఏలా అయిందని, ప్రశ్నిస్తే ఈ విషయం తమకు ముందే చేప్తే వచ్చేవాళ్లం కాదని బలవంతంగా డబ్బులు తీసుకెళ్లాడు. దీంతో పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు.

\- బాలప్ప, రైతు కన్మనూర్

ధరలు తగ్గించాలి



డీజిల్ ధరలు కూడా పెరగముందే కోత మెషిన్ల యజమానులు రైతులను నిలువు దోపిడి చేసేందుకు గంటకు రూ. 2500 ఉంటే ఏకంగా రూ. 2800పెంచారు. అసలే పంటల దిగుబడి తగ్గి పెట్టుబడులు మీద పడుతుంటే.. ఇలా ధరలు పెంచడం పద్ధతి కాదు.

\- మల్లేష్, రైతు, పెద్దచింతకుంట

హిందూ ధర్మాన్ని రక్షించుకుందాం



రథయాత్రకు స్వాగతం పలుకుతున్న మహిళలు

నారాయణపేట రూరల్/టౌన్ : సనాతన హిందూ ధర్మాన్ని రక్షించుకుందామంటూ శనివారం మండలంలోని భైరంకొండ, సింగారం గ్రామాల్లో హిందూ ధర్మ జాగరణ రథయాత్ర కొనసాగింది. ఆయా గ్రామాల్లోని శ్రీఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో రథయాత్రకు స్వాగతం పలుకుతూ గ్రామ పురవీధుల గుండా కళశాలతో ముందుకు కదులగా, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు భజనలు చేస్తూ పురవీధుల గుండా కలియతిరిగారు. హైందవ సంస్కృతి గొప్పతనం, సనాతన ధర్మం కాపాడుకోవాల్సిన అవశ్యకతను వివరించారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో షీ టీం పోలీష్ ఆధ్వర్యంలో శనివారం బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్ తదితర అంశాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. షీటీం పోలీసులు బలరాజు మాట్లాడుతూ.. మంచిగా చదువుకొని భవిష్యత్‌ను బంగారంలా తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. సామాజిక మధ్యమాలైనా ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రతకోసం షీటీం పనిచేస్తున్నాయన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీటీం పోలీసులు చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే



మాగనూర్ సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ రహమతుద్దీన్



కొత్తపల్లిలో..

మాగనూర్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది. సర్వేలో భాగంగా శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరుగుతూ వారి వివరాలను సేకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. సర్వేలో ఇంటి యజమానులు ఇచ్చే వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ రహమతుద్దీన్ ఎన్యూమరేటర్లకు సూచించారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రహమతుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి : మండలంలో 13 పంచాయతీలకు గాను శనివారం నాటికి 52శాతం సర్వే పూర్తయినట్లు ఎంపీడీఓ నర్సింహా రెడ్డి తెలిపారు. కొత్తపల్లిలో సూపర్ వైజర్ వెంకట్‌రెడ్డి సర్వేచేస్తున్న సిబ్బందిని వివరాలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న సూచనలు తీసుకోవాలన్నారు.

కడపరాయస్వామి వసతి గృహం ప్రారంభం



ధన్వాడ: మండలంలోని గున్ముక్లలో కడపరాయస్వామి దేవస్థానం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ చిన్నగాని శ్రీనివాస్‌రెడ్డి తన సొంతనిధులతో భక్తుల సౌకర్యం కోసం నిర్మించిన వసతి గృహాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. శనివారం ఆలయంలో ముందుగా పూజలు చేశారు. ఈ మేరకు.. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం ఆలయం వద్ద ఉన్న గుట్టను సొంత నిధులతో చదును చేసి భక్తులు ఉండేందుకు సిద్ధం చేసినట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

నారాయణపేట: భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో బీటీ (జీఎం) పత్తి విత్తనాలు పూర్తిస్థాయిలో తొలగించే విధంగా పార్లమెంట్‌లో బిల్లు పాస్‌చేయించాలని కోరుతూ ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీకేఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా జోనల్ కార్యదర్శి నాయకులు అనంతరెడ్డి, ప్రభు మిస్కిన్ ఉన్నారు.

ఎంపీని కలిసి ఆహ్వానించిన యాదవులు..

పేట జిల్లా కేంద్రంలో ఈ నెల 25న నిర్వహించ తలపెట్టిన సదర్ సమ్మేళనానికి హాజరు కావాలని ఎంపీ డీకే అరుణను అఖిల భారత యాదవ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. అనంతరం ఎంపీని శాలువా తో సన్మానించారు. ఎంపీని కలిసిన వారిలో నాయకులు గోపాల్ యాదవ్, రామచంద్ర, అంజి, చిన్నయ్య, చెన్నకేశవులు ఉన్నారు.

అంబులెన్స్‌లు మంజూరు చేయాలి



తహసీల్దార్‌కు వినతిప్రతం అందిస్తున్న యువకులు

కోస్గి రూరల్: నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన రెండు మండలాలకు 108 అంబులెన్సులు మంజూరు చేయాలని గుండుమాల్‌కు చెందిన యువకులు తహసీల్దార్ భాస్కర్‌స్వామికి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో కోస్గి, మద్దూరు మున్సిపాలిటీల నుంచి 108 వాహనం వచ్చేసరికి సమయం వృథా అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రతి మండాలనికి 108 వాహనం మంజూరు చేస్తున్నా నేపథ్యంలో గుండుమాల్, కొత్తపల్లికి మండలాలకు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సాయిబాబా, కృష్ణంరాజు, సుధాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

20న పంచలోహ శివలింగం ప్రతిష్ఠాపనోత్సవం

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి స్టేజీ వద్ద ఉన్న ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్త దేవస్థానంలో ఈ నెల 20న పంచలోహ శివలింగం ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని దేవస్థానంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరంలో శివలింగం ప్రతిష్ఠిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాసంకల్ప, మహాయజ్ఞ పర్వం నిర్వహించబడతుందని.. కోటి లింగాల ప్రతిష్ఠ అనంతరం పంచలోహ శివలింగం ప్రతిష్ఠకు ప్రత్యేక మహిమ ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



పాఠశాలలో రోటరీక్లబ్ సభ్యులు

ఊట్కూరు: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రోటరీక్లబ్ సభ్యులు అంబూరి వెంకటరాజు అన్నారు. శనివారం మండలంలోని పెద్దజట్రం ఉన్నత పాఠశాలలో రోటరీక్లబ్ వారి సహకారంతో విద్యార్థులకు మూత్రశాలలు, వాష్‌బేషన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలలో మౌళిక వసతులు లేవని పలువురు గ్రామస్తులు తెలుపడంతో మూత్రశాలలు, వాష్‌బేషన్స్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. తమ సంస్థ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులో కూడా ముందుండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గౌరమ్మ, క్లబ్ సభ్యులు డా శంకర్‌రెడ్డి, ఆసిరెడ్డి, రాజేంద్రకుమార్, రాజశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు విజయ్‌కుమార్‌రెడ్డి, సాయిలుగౌడ్, కతలప్ప పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలి



బోధన విధానాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ శంకర్ నాయక్

కోస్గిరూరల్: తరగతి గదిలోని పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల ప్రగతికి కృషిచేయాలని ఎంఈఓ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాచారంలో ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యాశాఖ సూచనల మేరకు వచ్చే నెలలో జరిగే న్యాస్ పరీక్షపై ప్రత్యేక దృష్టి చేపట్టాలన్నారు. మూడు, ఆరోతరగతి విద్యార్థులకు తరగతి గదిలో న్యాస్ పరీక్షకు సన్నద్ధం చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రార్థనలో చదువుతున్న వార్తా సమాచారాన్ని శ్రద్ధగా విని అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విరుమల్లేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి జాతర



పూజలో పాల్గొన్న నాయకులు

దామరగిద్ద: మండలంలోని లింగారెడ్డిపల్లిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రెండురోజులుగా భక్తి శ్రద్ధలతో నిర్వహించన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్, అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఐక్యత కోసమే పాదయాత్ర

మహబూబ్‌నగర్ రూరల్: దళితుల ఐక్యత కోసమే మాలల మహా పాదయాత్ర కొనసాగుతోందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మాల మహానాడు ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్ర 500 కిలోమీటర్లు పూర్తయిందని తెలిపారు. ప్రతి గ్రామంలో పాదయాత్రకు ఘన స్వాగతం లభించిందన్నారు. ఈయాత్ర అక్టోబర్ 25న భద్రాచలంలో ప్రారంభమై 16 జిల్లాల మీదుగా 36నియోజకవర్గాలలో కొనసాగుతూ డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల మహా సంగ్రామ సభతో పూర్తవుతుందన్నారు. ఈ సభకు లక్షలాదిగా మాలలు, మాల ఉపకులాలు తరలిరావాలని కోరారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జి.చిన్న, నాయకులు దాసు, ఆంజనేయులు, సత్తయ్య, వెంకట్రాములు, రామచంద్రయ్య, శ్రీనివాస్, యాదగిరి, శేఖర్, ఆనంద్, మహేందర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఊట్కూరు: మండలంలోని ఎల్రక్ట్రానిక్ మీ డియా జర్నలిస్ట్ రాఘవేందర్ మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని శనివారం పలువురు నాయకులు పరామర్శించారు. బీజేపీ నాయకులు నాగురావునామాజీ, నాయకులు రాజుల ఆసిరెడ్డి, అరవింద్‌కుమార్, సూర్యప్రకాష్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

క్రీడల్లో యువత రాణించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాలో ఒలింపిక్స్ క్రీడల అభ్యున్నతికి తమవంతు కృషిచేస్తామని ఒలింపిక్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహ్మా, రజనీకాంత్ రెడ్డి అన్నారు. గ్రౌండ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో శనివారం స్టేడియం గ్రౌండ్‌లో ఇటీవల జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలింపిక్స్ వైపు యువత రావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను క్రీడలు ఆడేలా ప్రోత్సహించాలని కోరారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమనే విషయం గుర్తించాలన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

నారాయణపేట	జి. వెంకటేష్ గౌడ్	- 96666 52077
మక్తల్	మహేష్	- 83099 46853
కోస్గి	కె. రమేష్	- 99486 98552

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి